కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

తెలంగాణ కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భాషకు కాళోజీ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ మేరకు తెలుగు అధ్యాపకులను సన్మానించారు. కాళోజీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పలువురు వక్తలు సూచించారు.



నారాయణఖేడ్: తెలుగు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధ్యాపకులు


న్యాల్‌కల్‌లో సరస్వతీదేవి వేషధారణలో విద్యార్థిని


సంగారెడ్డి టౌన్: కల్పగూర్ ప్రభుత్వ పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు


నారాయణఖేడ్: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్


జిన్నారం: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ తిరుపతి


జహీరాబాద్ టౌన్: తెలుగు అధ్యాపకుడిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ హరికుమార్

ప్రోబ్ ల్యాబ్ ఫోరెన్సిక్‌పై అవగాహన

సదాశివపేట(సంగారెడ్డి): క్రిమినల్ ఫోరెన్సిక్ విశ్లేషణ అత్యంత కీలకమని, పోలీసుల దర్యాప్తుతో పాటు ఫోరెన్సిక్ నివేదికకు ప్రాముఖ్యత చాలా ఉంటుందని ప్రొఫెసర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రోబ్ ల్యాబ్ ఫోరెన్సిక్‌పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైంలో ఫోన్ టాఫిక్‌లో సెల్‌ఫోన్‌లో జరుగుతున్న ట్రాప్ దొంగతనాల్లో ఎక్కువగా ఫోరెన్సిక్‌ను వాడుతున్నారన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో రేప్ కేసుల్లో నిందితుల వీర్య కణాల సేకరణ, డీఎన్ఏ పరీక్షలు, దొంగతనాలు, దోపిడీలు, హత్య కేసుల్లో వేలి ముద్రలు విశ్లేషణ, నేరం చేసే ముందు నిందితులు ఉపయోగించిన వాహనం, నేరస్తుల తలవెంట్రుకలు, లాలాజలం లభించినా కేసు మిస్టరీని ఛేదించడంలో ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంగ్లా భారతి, వైస్ ప్రిన్సిపాల్ సిద్దులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మురళీకృష్ణ, సర్వయ్య, శకుంతల తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ ప్రసాద్

పాఠశాల నిర్వహణపై అధికారుల అసంతృప్తి

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నిర్వహణపై జిల్లా ఉన్నతాధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పాఠశాల నిర్వహణ తీరుపై ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ మేరకు మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాలతో డీఈఓ వెంకటేశ్వర్లు, జీసీడీఓ సుప్రియ పాఠశాలను తనిఖీ చేశారు. ఇందులోభాగంగానే పాఠశాల ఆవరణతో పాటు వంటగ, పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు వంటగదిని ఇతర గదిలోకి మార్చాలని ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణలో లీకేజీ అవుతున్న డ్రెయినేజీని మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


వంటగదిని పరిశీలిస్తున్న అధికారులు

కార్మికులకు తక్షణమే వేతనం చెల్లించాలి


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో కలిసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు సకాలంలో చెల్లించని పక్షంలో పరిణామాలకు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తోందన్నారు. కావున తక్షణమే కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య, శ్రీనివాస్, మహేష్, నర్సింలు, కృష్ణ, రవికుమార్, అమృతరావు, నాగేష్, రుక్కమ్మ, మొగులమ్మ, సంతోష, అమృతమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

నారాయణఖేడ్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా వంద రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు తమ విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు గాను కమిషనర్ జగ్జీవన్ ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం కార్యాలయంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా ఆర్పీలు, కార్యాలయ సిబ్బందికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్య శిబిరంలో కమిషనర్ తోపాటు మేనేజర్ వెంకటశివయ్య, శానిటరీ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలు అందుకున్న కార్మికులతో కమిషనర్

ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యువజన నాయకులు

జిన్నారం (పటాన్‌చెరు): గడ్డపోతారం పట్టణ పరిధిలోని మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జలగరి ఎట్టయ్య హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని, తరగతి గదిలోనే నవ సమాజ నిర్మాణానికి గురువులు పునాదులు వేస్తారని కొనియాడారు. యువజన వికాస్ సమితి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలను ఆయన అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు కవిత, శోభారాణి, ఉపాధ్యాయులు పద్మజ, సత్యనారాయణ, కృష్ణాగౌడ్, భానుమతి, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: స్థానిక డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలనీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సీతారామపురం కాలనీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రధానంగా సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ సురేష్‌ను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా లోఓల్టేజీ సమస్య ఎదురు కాకుండా వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం, ప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు.


కాలనీ వాసులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

చట్టాలపై అవగాహన ఉండాలి

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సౌజన్య

సంగారెడ్డి టౌన్: చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇష్ట జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా ప్రభావాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉంటూ కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకోవాలన్నారు. అలాగే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాలతో మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి సెల్ఫీ ఫొటో బూత్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సౌజన్య

వెళ్లేదెలా!

- నడిరోడ్డు తిష్ట వేసిన పశువులు
- ప్రమాదంలో వాహనదారులు

సంగారెడ్డిలో కొంతకాలంగా పశువులు రోడ్డుపైనే తిష్ట వేశాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్డుపైనే తిరుగుతూ రోడ్డు పక్కల చెత్తలో దొరికే ఆహారాన్ని తింటూ అక్కడే నిద్రిస్తున్నాయి. రోడ్డుపై అంబులెన్సులు, వస్తున్న సమయంలోనే గుంపులుగా తిరుగుతున్నాయి. వీటిని తప్పించుకుని వెళ్లాంటే గగనమవుతోంది. రోడ్ల మధ్యలోనే గంటల తరబడి నిలబడి పడుకోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. అలాగే కుండీలలోని మొక్కలను పాడు చేస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి


వాహనాలకు అడ్డంగా ఉన్న పశువులు

గోడ కూలి విద్యార్థులకు గాయాలు

పరామర్శించిన ఎస్పీ పరితోష్ పంకజ్

జహీరాబాద్: మునిపల్లి మండలంలోని లింగంపల్లిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల అండ్ కళాశాల భవనం గోడ కూలిన ఘటనలో ముగ్గురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ మేరకు జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంగళవారం రాత్రి ఎస్పీ పరితోష్ పంకజ్ పరామర్శించారు. అనంతరం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై సమీక్ష నిర్వహించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. అదే విధంగా విద్యార్థులను తాత్కాలికంగా సురక్షితమైన ప్రదేశానికి తరలించాలన్నారు. కాగా, ప్రమాదంలో విద్యార్థులు శివానంద్, జ్ఞానేశ్వర్, అరవింద్‌లు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే కళాశాల సిబ్బంది ఎస్ఐ రాజేష్ నాయక్ సహకారంతో జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అదే విధంగా విషయం తెలుసుకున్న డీఈఓ వెంకటేశ్వర్లు సైతం ఆస్పత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయండి


ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను వివరిస్తున్న మొహిద్‌పటేల్

నారాయణఖేడ్: పట్టణంలోని ముస్లిం శ్మశాన వాటికలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ఏఐఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహిద్ పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులతో కలిసి శ్మశానవాటికను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికకు వెళ్లే గేటు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఉందని, చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కంచె ఏర్పాటు చేయాలని కోరారు.

క్లుప్తంగా

హరీశ్‌రావును కలిసిన నేతలు


హరీశ్‌రావుతో నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నాయకులు సాయిచరణ్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గణేష్ గడ్డ దేవాలయం లడ్డూ ప్రసాదాన్ని అందించినట్లు తెలిపారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి కృషి


డ్రెయినేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): స్థానిక డివిజన్ పరిధిలోని కాలనీలలో డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్ప అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 9వ బ్లాక్‌లో డ్రెయినేజీ పైపులైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హబీబ్, పీటర్, ఐలేష్, సామ్రాట్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన


వివరాలు నమోదు చేస్తున్న ఏఓ వెంకటేశం

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మీర్ఖాన్‌పేట్‌లో మంగళవారం వ్యవసాయ అధికారులు పంటల సాగు వివరాలు నమోదు చేశారు. ఈ మేరకు ఏఓ వెంకటేశం వరి పొలాలను పరిశీలించారు. రైతులు తప్పనిసరిగా పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏఈఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


మాట్లాడుతున్న సీఐ వెంకట్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సీఐ వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం సిర్గాపూర్‌లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగరం శ్రీనివాస్, హెచ్ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

దంత సమస్యలపై అవగాహన



మాట్లాడుతున్న సీఐ వినాయక్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ వినాయక్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఎన్ఆర్ డెంటల్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐ మాట్లాడారు. గుట్కా, పొగాకు, పాన్ మసాలా వంటి చెడు అలవాట్లతో నోటి క్యాన్సర్లు, దంతాలకు రకరకాలైన వ్యాధులు ఏర్పడతాయని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, దంత వైద్య కళాశాల వైద్యులు డాక్టర్ సత్య, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం


సన్మానిస్తున్న చర్చి సంఘస్తులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని రాఘవేంద్రనగర్ కాలనీలో న్యూ మెథడిస్ట్ చర్చిలో ఎనిమిదేళ్లుగా చర్చిలో సేవలు అందిస్తున్న షప్ ద్యానల్‌రాజ్ దంపతులను చర్చి సంఘస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ పవిత్రమైన మనసు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు సంజీవరావు, శాంతకుమార్, కృష్ణయ్య, రత్నాకర్, ఏసోపు, సంఘస్తులు పెద్దలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సమస్యలు పరిష్కరించాలి**



సంగారెడ్డి టౌన్: మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పార్టీ సంగారెడ్డి, ఏరియా కార్యదర్శి యాదగిరి అన్నారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ యాదగిరి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, మహేష్, శివ, మురళి, సత్తయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **బోధనోపకరణాలతో పాఠాలు సులభతరం**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): విద్యార్థులకు బోధనోపకరణాలతో పాఠాలు బోధిస్తే సులభతరంగా అర్థం అవుతాయని ఎంఈఓ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని బొబ్బిలిగామ, ఎట్టిగడ్డ సంఘం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు నాగభూషణం, రూప్ సింగ్, జలజ, గౌతమి, వెంకటేశం గౌడ్, సీఆర్పీ రాజేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

◆ **గురుకుల పాఠశాల సందర్శన**

మునిపల్లి(అందోల్): మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల భవనం కూలడంతో విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ధైర్యం ఇచ్చారు. అయితే ఈ సంఘటనపై ప్రిన్సిపాల్‌ను వివరాలు కోరగా సమాధానాలు దాటావేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పడమటి నాగిశెట్టి, నాయకులు పాల్గొన్నారు.

◆ **పోలీసు పహారాలో చెరువులో సర్వే**

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మార్డి పెద్ద చెరువులో పోలీసు పహారా మధ్య సర్వే చేశారు. ఇటీవల శిఖం కబ్జా జరిగిందని రైతులు ఆందోళన చేపట్టగా.. మార్డి పెద్దచెరువును ఇరిగేషన్ డీఈఈ జలంధర్, తహసీల్దార్ శివశ్రీనివాస్, సర్వేయర్ ప్రభాకర్ సందర్శించారు. అయితే అంతకుముందు చెరువులో పట్టా భూమి ఉందని ఓ రైతు ఇటీవల అడ్డుకట్ట వేయడంతో చెరువును కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు, రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సర్వే నంబర్ 40లో తన పట్టా భూమి ఉందని, రైతు సర్వే చేయాలని అధికారుల వద్ద అర్జీ పెట్టుకున్నాడు. ఆ తర్వాత అధికారులు సర్వే చేసేందుకు పనులు మొదలు పెట్టే క్రమంలో రైతులు అడ్డుకున్నారు. దీంతో మంగళవారం కల్హేర్, కంగ్టీ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, దుర్గారెడ్డి బందోబస్తు ఏర్పాటు చేయగా.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వేర్వేరుగా సర్వే చేశారు. మరోవైపు చెరువు కబ్జా చేయకుండా కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

◆ **నియామకం**



హత్నూర(సంగారెడ్డి): మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా విశ్రాంత ఉపాధ్యాయుడు మాణిక్య రెడ్డి ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా గంగరాములు, ఉపాధ్యక్షులుగా ప్రభు లింగం, రమాకుమారి, ప్రధాన కార్యదర్శిగా దశరథ, రాచప్ప, కోశాధికారిగా ఏ గంగరాములు, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా రంగా గౌడ్, కార్యవర్గ సభ్యులుగా శంకరయ్య, ప్రభాకర్, నర్సింలు సుభాన్ రెడ్డి, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

◆ **మాజీ సర్పంచ్ మృతి**

మునిపల్లి(అందోల్): మండలంలోని తాటిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పెద్దగొల్ల చంద్రయ్య మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు.అందోల్ మాజీ ఎమ్మెల్యే బాబుమోహన్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేశారని గ్రామస్తులు గుర్తు చేశారు.

◆ **ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు**

జహీరాబాద్ టౌన్: నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు మంగళవారం ఎంఈఓ మాణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏబీవీపీ నాయకులు ప్రవీణ్, రాజు, మల్లేశ్ ఉన్నారు.

◆ **నిరుపేదలకు మిల్లెట్స్ భోజనం**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించాలని ఆస్క ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు కొల్లూరి సత్తయ్య అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్‌కాలనీ బువ్వబండి వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొల్లూరు డబుల్ బెడ్రూం ప్రాంగణంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ.10లక్షల విలువైన ఫర్నీచర్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే నిత్యం నిరుపేదలకు మిల్లెట్స్ భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **అంబేడ్కర్ విగ్రహానికి వినతి**

జహీరాబాద్ టౌన్: ఆర్‌టీఎఫ్ నిధులను విడుదల చేయాలని ఆచార్య, వశిష్ట తదితర డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు సిద్దారెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు చెల్లించాల్సిన ఆర్‌టీఎఫ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య, వశిష్ట డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ హరికుమార్, సిద్దారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

